క్లుప్తంగా

ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె: నియోజకవర్గంలోని ముస్లింలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా నెల రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉపవాసదీక్ష పాటించడం వల్ల వారికి ఎంతో పుణ్యం, అల్లా ఆశీస్సులు లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఆర్టీసీ ఆదాయం పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

బనగానపల్లెరూరల్: ప్రజలకు మెరుగైన సేవలందించి ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు ఉద్యోగులు కృషి చేయాలని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ ద్వారకా తిరుమలరావు అన్నారు. శుక్రవారం బనగానపల్లె ఆర్టీసీ డీపోను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్మికుల సమావేశంలో ఆర్టీసీ ఎండీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నష్టాల్లో ఉన్న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు. ఉద్యోగుల సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకునేందుకు తరచూ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్థ బలోపేతానికి కార్మికులు కృషి చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం కారుణ్యనియామకాలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్గో సర్వీస్ ద్వారా ఆర్టీసీకి 2021–22వ సంవత్సరంలో రూ.122 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఈడీ కె.గోపినాథ్, ఈడీఓ బ్రహ్మానందరెడ్డి, ఆర్ఎం శ్రీనివాసులు, డిపో మేనేజర్ రవికిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కరుణాకర్



కోవెలకుంట్ల: ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కోవెలకుంట్ల మండలం గుళ్లదూర్తి గ్రామానికి చెందిన ఇట్టి కరుణాకర్‌ను నియమించారు. ఆ కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితాలో కరుణాకర్‌కు చోటు దక్కడంతో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు అభినందనలు తెలియజేశారు. పదవీ ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి రెండేళ్లకాలం పదవీలో కొనసాగుతారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం తనవంతు కృషి చేయడంతో కష్టానికి ఫలితం దక్కింది. డైరెక్టర్‌గా నియమాకానికి కృషి చేసిన బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కరుణాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

కూలీల సంఖ్య పెంచాలి

బనగానపల్లెరూరల్: ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని డోన్ క్లస్టర్ డ్వామా ఏపీడీ శ్రీవిద్య అన్నారు. శుక్రవారం మండలంలోని జిల్లెల్ల గ్రామ సమీపంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోపడే విధంగా పనులు చేపట్టాలని, ప్రతి కూలీకి కనీస వేతనం రూ.272 తగ్గకుండా చూడాలన్నారు.

మట్టి పరీక్షలపై అవగాహన

కొలిమిగుండ్ల:మండలంలోని 13 రైతు భరోసా కేంద్రాల పరిధిలో శుక్రవారం రైతులకు మట్టి పరీక్షలపై అవగాహన కల్పించినట్లు ఏఓ పవన్ కుమార్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో మట్టి నమూనాలు సేకరించామన్నారు. మట్టి పరీక్షలు చేయించుకోవడం ద్వారా రైతులకు పలు ప్రయోజనాలు ఉన్నాయన్నారు.

నమాజ్‌కు ఈద్గాలు సిద్ధం



బనగానపల్లె ఈద్గా

బనగానపల్లెరూరల్: రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించే నమాజ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పండుగ రోజు అల్లాహ్‌కు కృతజ్ఞతా భావం వ్యక్తం చేసుకునేందుకు ముస్లింలు ఈద్గాలకు వెళ్లి రెండు రకాత్‌ల ఈదుల్ ఫితర్ వాజిబ్ నమాజ్ చేస్తారు. నెల రోజుల తమ ఇబాదత్‌లు ఫలించాలని, సర్వమానవాళి సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అల్లాహ్‌తో దువా చేస్తారు. ఈనేపథ్యంలో నియోజకవర్గంలో ఈద్గాలను ముస్తాబు చేశారు. మండల కేంద్రం బనగానపల్లె పట్టణం, భానుముక్కలలోని ఈద్గాల్లో మంచినీటి సౌకర్యంతో పాటు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక టెంట్లు వేశారు.
ప్యాపిలి: ప్యాపిలి పట్టణంలో ఈద్ ఉల్ ఫితర్ ప్రత్యేక నమాజ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని హాఫీజ్ మహబూబ్ ఖాన్ తెలిపారు. ఉదయం 7–30 గంటలకు ముస్లింలు కిందిగేరిలోని మహబూబ్ సుభాని కట్టవద్దకు చేరుకోవాలని ఆయన కోరారు. అక్కడి నుంచి సామూహికంగా తక్బీర్ చదువుతూ కొత్త ఈద్గాకు చేరుకోవాలన్నారు.
బేతంచెర్ల: రంజాన్ నమాజ్‌కు ఈద్గాలు ముస్తాబయ్యాయి. శుక్రవారం మండల ఖాజీ నూర్ అహ్మద్ , ముస్లింలతో కలిసి కొలుములపల్లె రహదారిలోని ఈద్గాను పరిశీలించారు.

పల్లెలకు ప్రగతి బాట

నాడు అధ్వానంగా ఆకుమల్ల- బనగానపల్లె మట్టిరోడ్డు



నేడు కళకళలాడుతున్న బీటీ రోడ్డు



- రూ. 9 కోట్లతో బీటీ రోడ్డు
- తీరిన రహదారి కష్టాలు

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. శిథిలావస్థకు చేరుకున్న రోడ్లను బాగు చేయడమే కాక పల్లెలకు కొత్తగా రహదారులు వేసి ప్రజలకు రాకపోకలు సులువు చేస్తోంది. బనగానపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవతో కోవెలకుంట్ల, బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల మండలాల్లోని వివిధ గ్రామాలకు ప్రగతి బాటలు పడ్డాయి. సంజామల మండలం ఆకుమల్ల నుంచి శివవరం, నిలువుగండ్ల, తమ్మడపల్లె మీదుగా బనగానపల్లె వరకు 18 కి.మీ మేర ఏళ్ల తరబడి మట్టిరోడ్డు మాత్రమే ఉంది. ఈ మార్గంలో ట్రాక్టర్లు, బైక్‌ల ద్వారా మాత్రమే రాకపోకలు కొనసాగేవి. వర్షాకాలంలో వాటికి కూడా అవకాశం ఉండేది కాదు. ప్రజల కష్టాలను గుర్తించిన ఎమ్మెల్యే ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రూ. 9 కోట్లతో బీటీ రోడ్డు నిర్మించారు. అవుకు మండలంలోని కాశీపురం, సుంకేసుల, శివవరం, చనుగొండ్ల, సంజామల మండలంలోని ఆకుమల్ల, రెడ్డిపల్లె, ముక్కమల్ల, ఆల్వకొండ గ్రామాల ప్రజలు నియోజవర్గ కేంద్రానికి చేరుకునేందుకు మార్గం సుగమమైంది. రహదారి సమస్య తీరడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

– సంజామల(కోవెలకుంట్ల)

ఫంక్షన్ హాల్‌కు భూమి కేటాయింపు

- ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే కాటసాని
- రామ్‌కో సిమెంట్ ఆధ్వర్యంలో రూ. 2 కోట్లతో నిర్మాణం
- భూమి కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్

కొలిమిగుండ్ల: ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. జిల్లా కలెక్టర్ స్థలం కేటాయించడంతో నిర్మాణానికి రామ్‌కో సిమెంట్ ముందుకొచ్చింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చొరవతో మండల ప్రజలందరికి అందుబాటులో ఉండేలా స్థానిక కస్తూరిబా పాఠశాల సమీపంలోని ఎన్‌హెచ్ 544–డి జాతీయ రహదారి పక్కన ఇటిక్యాల రెవెన్యూ పరిధిలో ఉన్న 765/6 సర్వే నెంబర్‌లో 1.60 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ ఉత్తర్వులు జారీ చేశారు. కేటాయించిన భూమి కొలతలు వేసి సరిహద్దులు నిర్ణయించి ఎంపీడీఓకు అప్పగించాలని ఆదేశించారు. మండల ప్రజల సౌకర్యం కోసం కోటి రూపాయలకు పైగానే విలువ చేసే ప్రభుత్వ భూమిని ఎమ్మెల్యే కాటసాని కృషితో ఒక్క పైసా లేకుండా ఫంక్షన్ హాల్ కోసం కేటాయించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రామ్‌కో కంపెనీ రూ.2 కోట్ల వ్యయంతో ఫంక్షన్ హాల్‌తో పాటు పార్కింగ్, గదులు,టాయ్‌లెట్లు తదితర పనులు చేపట్టనున్నారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఆ ప్రాంతం ఇప్పటికే శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. ఫంకన్ హాల్ నిర్మాణం చేపట్టబోయే అతి సమీపంలోనే జగనన్న కాలనీ తయారవుతోంది. మరోవైపు ఇండస్ట్రీయల్ పార్కు, నాయిబ్రాహ్మణ కాలనీ ఏర్పాటయ్యాయి. అదే ప్రాంతంలోనే ఫంక్షన్ హాల్ ఏర్పాటు కానుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కస్తూరిబా సమీపంలో ఫంక్షన్ హాల్‌కు కేటాయించిన ప్రభుత్వ భూమి



అవీ-ఇవీ

మేడేను జయప్రదం చేయండి

బనగానపల్లె రూరల్: మే ఒకటో తేదీ నిర్వహించే కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శివబాలకృష్ణ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక ఏఐటీయూ కార్యాలయంలో ఆటో యూనియన్ కార్మికులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు

కొలిమిగుండ్ల: అంకిరెడ్డిపల్లెలోని హిందూ శ్మశాన వాటికలో చేస్తున్న అభివృద్ధి పనులు శుక్రవారంతో పూర్తయ్యాయి. గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకుడు కేపీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎకరంపైగానే విస్తీర్ణంలో ఉన్న శ్మశాన వాటిక కొద్ది రోజుల నుంచి కంపచెట్లు పెరిగి అధ్వానంగా తయారైంది. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలు నిర్వహించాలన్నా ప్రజలు ఇబ్బందులు పడుతుండేవాళ్లు. దీంతో కేపీ ఆధ్వర్యంలో కంపచెట్లు తొలగించి చదును చేయించారు.

పశువైద్యాన్ని వినియోగించుకోండి

సంజామల(కోవెలకుంట్ల): పాడి రైతులు వైఎస్సార్ సంచార పశువైద్య సేవలను వినియోగించుకోవాలని సంజామల పశుసంవర్ధకశాఖ ఏడీ మోహన్ రావు సూచించారు. శుక్రవారం మండలంలోని కానాల గ్రామానికి చెందిన ఓబులేసు అనే పాడిరైతుకు చెందిన ఆవుకు నెలల నిండి ఈనెందుకు కష్టతరంగా ఉండటంతో 1962 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఏడీతోపాటు పశువైద్యాధికారి శివానంద, వైద్య సిబ్బంది అంబులెన్స్ ద్వారా గ్రామానికి చేరుకుని ఆవుకు వైద్య చికిత్సలు చేశారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పన

డోన్ టౌన్: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్, న్యాక్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి చూపతున్నట్లు ఆ సంస్థ డోన్ కేంద్రం ఇన్‌చార్జ్ తిమోతి అన్నారు. స్థానిక కేంద్రంలో శుక్రవారం నెల్లూరుకు చెందిన బొల్లినేని శీనయ్య అండ్ కంపెనీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ సర్వేయర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పలువురి ఎంపికయ్యారు.

డాక్టర్లకు సన్మానం

కోవెలకుంట్ల: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్లకు శుక్రవారం సాయంత్రం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇటీవల ఆసుపత్రిలో నిర్వహించిన తొలి సిజేరియన్ విజయవంతం అయింది. పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ గ్రూపు ఆధ్వర్యంలో సీహెచ్‌సీ ఇన్‌చార్జ్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, గైనకాలజిస్టు శ్వేతశాలిని, అనస్థీషియా డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ అభినవ్‌రెడ్డి ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. సంస్థ అధ్యక్షుడు సాహెబ్‌బాషా, సభ్యులు నాగేశ్వరరెడ్డి, షరీఫ్, ప్రభాకర్, ఖలీల్, సుబ్బయ్య, షబ్బీర్, షారూక్, నాగూర్, నాగన్న పాల్గొన్నారు.

24న గడప గడపకూ..

బనగానపల్లె: మండలంలోని మీరాపురం గ్రామంలో ఈ నెల 24న గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివరామయ్య శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం నంచి జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరవుతారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు బూత్‌కమిటీ కన్వీనర్లు పాల్గొనాలన్నారు.

నీటి సమస్య లేకుండా చర్యలు

కొలిమిగుండ్ల: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ సుబ్బరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఈఓఆర్డీ తాహీర్ హుస్సేన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యంతో కలిసి పెద్దవెంతుర్ల, కమ్మువారిపల్లె గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో తాగునీటి సరఫరా గురించి ప్రజలను అడిగితెలుసుకున్నారు. పెద్దవెంతుర్లలో రెండు మోటర్లు ద్వారా నీటి సరఫరా జరుగుతుందన్నా రు. ఎస్సీ కాలనీలో బోర్లలో నీళ్ల తగ్గుముఖం పట్టిందని త్వరలోనే నీటి సమస్య లేకుండా చేస్తామన్నారు.

చలువపందిళ్లకు ఏర్పాట్లు

డోన్: పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్ల ఏర్పాటుకు డోన్ మునిసిపల్ పాలక వర్గం చర్యలు తీసుకుంది. జనసమీకరణ అధికంగా ఉండే బేతంచెర్ల, గుత్తి, కర్నూలు రోడ్లతో పాటు రైల్వేగేట్లు, పాతబస్టాండ్ వద్ద గల ప్రధాన రహదారులపై చలువ పందిళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు.శుక్రవారం చలువపందిళ్ల ఏర్పాట్లను కమిషనర్ వెంకటేశ్వర్లు, మునిసిపల్ వైస్ చైర్మన్లు కోట్రికె హరికిషన్, జాకీర్‌హుసేన్, కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, ధారా హరినాథ్‌రెడ్డి, రైల్వే నాగేంద్ర, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు భాస్కర్, వడ్డె రంగస్వామి, రఘులతో కలిసి పరిశీలించారు.

ఆదివాసీల హక్కులను కాపాడుదాం

డోన్ టౌన్: ఆదివాసీల హక్కులను కాపాడుదామని సీపీఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకుడు ధర్మారం రంగనాయకులు అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2022 అటవీ హక్కుల సంరక్షణ చట్టానికి మార్పులు చేసి ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రైతు కూలీ సంఘం నాయకులు దొరపల్లె రాజు, ఐఎస్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్

షూటింగ్ బాల్‌పోటీలకు ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: పట్టణంలోని జ్యోతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ సవిత్‌నాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన నంద్యాలలో జరిగిన జిల్లాస్థాయి సీనియర్ విభాగంలో పాఠశాలకు చెందిన వీరభద్రారెడ్డి, సుభాష్‌రెడ్డి, శశికిరణ్‌రెడ్డి, మల్లికార్జున ప్రతిభ చాటారన్నారు. ఈ నెల 22, 23వ తేదీల్లో అనంతపురం జిల్లా హిందూపురం పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొంటారన్నారు. క్రీడాకారులను కరస్పాండెంట్‌తోపాటు ప్రిన్సిపాల్ సింధూరి, ఉపాధ్యాయులు పరమేశ్వరరెడ్డి, పార్వతి, శృతి, సురేష్ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

- ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభోత్సవంతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి
- రూ 1.08 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఆర్టీసీ చైర్మన్‌కు విజ్ఞప్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కోవెలకుంట్ల: ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. రూ. 55 లక్షలతో నూతనంగా నిర్మించిన కోవెలకుంట్ల ఆర్టీసీ బస్టాండ్‌ను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఈడీ గోపీనాథ్‌రెడ్డి, ఆర్ఎం శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్టాండ్ నిర్మాణానికి నిధులు మంజూరుచేసిన చైర్మన్, ఎండీలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రేనాటిగడ్డగా పిలువబడుతున్న కోవెలకుంట్లకు ఘన చరిత్ర ఉందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి సంస్థను లాభాలబాటలో పయనింప చేసేందుకుకృషి చేయాలన్నారు.ఆర్టీసీలో ప్రవేశ పెట్టిన కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రూ. 1.08 కోట్ల నిధులు కేటాయించాలి

కోవెలకుంట్ల ఆర్టీసీ డిపోలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికి రూ. 1.08 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కాటసాని కోరారు. బస్టాండ్ పరిధిలోని ఇన్‌గేట్, అవుట్‌గేట్ ప్రాంతాల్లో రూ. 20.54 లక్షలతో సీసీరోడ్లు వేయాలని, డిపో మేనేజర్ కార్యాలయం పైకప్పు రేకులతో ఏర్పాటు చేయడంతో సిబ్బంది వేసవికాలంలో ఇబ్బందులు పడుతున్నారని, కార్యాలయాన్ని అన్ని వసతులతో ఆధునికీకరించేందుకు రూ. 34.50 లక్షలు నిధులు, బస్టాండ్ డిపోలో అప్రోచ్‌రోడ్లు, గ్యారేజి అభివృద్ధికి రూ. 53 లక్షలు విడుదల చేయాలన్నారు. వీటన్నింటిని ఏర్పాటు చేస్తే డిపోను వందశాతం అభివృద్ధి చేసినట్లు అవుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన సమస్యలపై ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి స్పందించారు. దశలవారీగా ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కోవెలకుంట్ల డిపో నుంచి రెవెన్యూ డివిజన్ డోన్ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని, గతంలో ఉన్న విజయవాడ, బెంగళూరు బస్సు సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. రాజధాని అమరావతికి బస్సులు లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో ఈ ప్రాంతానికి చెందిన వందల మంది యువతీ యువకులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారని, వారు స్వగ్రామాలకు వచ్చే సమయంలో బస్సులు లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్ రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీ ఆర్ సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, న్యాయవిభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, పార్టీ అవుకు, కోవెలకుంట్ల మండలాల ఇన్‌చార్జ్‌లు కాటసాని తిరుపాల్‌రెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎల్వీసుధాకర్‌రెడ్డి, డీవీశేషిరెడ్డి, రామసుబ్బారెడ్డి, మోహన్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాలమద్దిలేటి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఎల్‌ఐసీ రామసుబ్బారెడ్డి, అమడాల శంకరయ్య, పోతం రాంమోహన్‌రెడ్డి, చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ప్రసాదరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బూస భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, హరినాథరెడ్డి, నాగార్జునరెడ్డి, కరుణాకర్, డిపో మేనేజర్ తిరుపతయ్య, ఎస్ఎంయూ జిల్లా నాయకుడు శివరాం, దస్తగిరి పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



మొబైల్ ఆటోను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె: ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి విశేష కృషి చేస్తోందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని తన స్వగృహం వద్ద ఫిష్ ఆంధ్ర మొబైల్ ఆటోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లె పట్టణ మత్స్యకారుల సహకార సంఘానికి ప్రభుత్వం రూ.4.49 లక్షల విలువ చేసే ఫిష్ ఆంధ్ర మొబైల్ ఆటోను 40 శాతం సబ్సిడీతో అందజేసిందన్నారు. ఈ ఆటో మ్యత్సకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, పట్టణ మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి నాగేంద్రుడు, రామాంజనేయులు, పుల్లన్న, మద్దయ్య ఎన్ పుల్లయ్య, శంకరయ్య చిన్నగుర్రప్ప సుబ్బన్న, కిట్టన్న సురేష్ జక్కుసుబ్బయ్య, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

హత్యాయత్నం కేసులో రిమాండ్

సంజామల(కోవెలకుంట్ల): సంజామల మండలం ఆల్వకొండ గ్రామంలో అత్తపై హత్యాయత్నానికి పాల్పడిన అల్లుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ప్రతాప్ తెలిపారు. శుక్రవారం ఎస్ఐ అందించిన సమాచారం మేరకు.. పుట్టింటికి వెళ్లిన భార్య తిరిగిరాలేదని హేమంత్ అత్త ఊరికి వెళ్లాడు. ఈ క్రమంలో అత్త దానమ్మతో గొడవ పడి రోకలిబండతో ఆమె తలపై బలంగా కొట్టి పారిపోయాడు. హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు ఇదే మండంలోని ముదిగేడు బస్టాఫ్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్ఐ తెలిపారు.

బంగారు గొలుసు అపహరణ

కోవెలకుంట్ల: స్థానిక సంతమార్కెట్ వద్ద శుక్రవారం ఓ మహిళ మెడలో బంగారు తాళిబొట్టు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి అపహరించుకెళ్లాడు. ఎస్ఐ వెంకటరెడ్డి అందించిన వివరాల మేరకు.. పట్టణానికి చెందిన గువ్వల లక్ష్మీదేవి అనే మహిళ వారపుసంతకు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేస్తోంది. 20 నుంచి 22 సంవత్సరాల వయస్సు ఉన్న అపరిచిత యువకుడు ఆమె మెడలోని మూడు తులాల గొలుసు లాక్కొని పరారయ్యాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయగా చుట్టుపక్కల వ్యక్తులు వెంబడించారు. దొంగ సంతపేట మీదుగా ముళ్లపొదల్లో పడి తప్పించుకుపోయాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బనగానపల్లి సీఐగా మల్లికార్జున గుప్తా

బొమ్మలసత్రం: బనగానపల్లి సీఐగా మల్లికార్జున గుప్తాను నియమిస్తూ శుక్రవారం రాత్రి జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో ఉన్న సీఐ మల్లికార్జున గుప్తాతో పాటు ఎస్ఐలుగా నవీన్‌బాబు, వీరాంజనేయులును నియమించారు. అలాగే వీఆర్‌లో ఉన్న మరో ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డిని నంద్యాల తాలుకా పోలీస్‌స్టేషన్‌కు నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

నోటీస్ బోర్డు

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

బనగానపల్లెరూరల్/అవుకు/కోవెలకుంట్ల: బనగానపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కోవెలకుంట్ల, సంజామల, అవుకు, బన గానపల్లె మండలాల్లో ఖాళీగా ఉన్న రెండు అంగన్ వాడీ వర్కర్లు, ఏడు ఆయా పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సీడీపీఓ ఉమామహేశ్వరమ్మ శుక్రవారం తెలిపారు. అంగన్ వాడీ పోస్టులు బనగానపల్లె మండలం పాతపాడు -2 సెంటర్ బీసీ–బికి, అవుకు మండలం లింగంబోడు సెంటర్ ఓసీ (ఈడబ్ల్యూఎస్)కు కేటాయించారు.అలాగే ఆయా పోస్టు లు పెద్దరాజు పాళం సెంటర్ ఓసీ, కోవెలకుంట్ల– 8వ సెంటర్ బీసీ–ఎ, కోవెలకుంట్ల–7వ సెంటర్ ఓసీ, అవుకు మండలంలోని చెన్నంపల్లి సెంటర్ ఓసీ, కొలిమిగుండ్ల మండలం హనుమంతుగుండం సెంటర్ బీసీ–బి, గోరుమాన్‌పల్లి సెంటర్ ఓసీ, సంజామల మండలం పేరుసోముల 3వ సెంటర్ ఎస్టీ కి కేటాయించినట్లు సీడీపీఓ తెలిపారు.అంగన్‌వాడీ వర్కర్‌కు అర్హత పదవ తరగతి, ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత ఉండాలన్నారు. అభ్యర్థులు 21 నుంచి 35 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మే ఒకటో తేదీ సాయంత్రంలోపు దరఖాస్తులు అందజేయాలన్నారు.

ఆధ్యాత్మికం

వాసవీ కన్యాకా పరమేశ్వరి శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం

కొలిమిగుండ్ల: తిమ్మనాయినపేటలోని వాసవీ కన్యాకాపరమేశ్వరి ఆలయం శత సంవత్సర మహోత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. గడియారం గిరినాథశర్మ ఆధ్వర్యంలో మొదటి రోజు గోపూజ, గంగానయనం, స్వస్తి పుణ్యహావాచనం, అభిషేకాలు, కలశ జలాధివాసం తదితర పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే శతాబ్ది ఉత్సవాల్లో చివరి రోజు ఆదివారం వాసవీమాత తులాభారం వేస్తున్నామని భక్తులు ఐదు రూపాయల కాయిన్స్ తీసుకొని రావాలని నిర్వాహకులు సూచించారు.

చౌడేశ్వరీదేవికి పల్లకీ సేవ

బనగానపల్లెరూరల్: నందవరం గ్రామంలో శుక్రవారం శ్రీ చౌడేశ్వరిదేవికి పల్లకీ సేవ నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రామానుజన్, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం, అర్చన తదితర పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఆశీనులు చేసి ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం



బేతంచెర్లలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు ఎల్లయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ఆ పార్టీ చేపట్టిన ప్రచార భేరి పాదయాత్ర శుక్రవారం పట్టణంలో రెండవ రోజు కొనసాగింది. పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు కాలనీల్లో ఇంటింటికి వెళ్లి బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. నిత్యావసర సరుకుల ధరలను పెంచడమే కాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ సర్కారు నిర్వీర్యం చేసిందని చెప్పారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్‌విందులో భోజనం వడ్డిస్తున్న పెండేకంటి

సంజామల(కోవెలకుంట్ల): రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం సంజామలలో శుక్రవారం ముస్లింలకు కోవెలకుంట్ల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు పెండేకంటి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గ్రామంలోని రెండు మసీదుల్లో ఉపవాసదీక్షలు చేపడుతున్న 400 మంది ముస్లింలు ఈ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ పండగ ఎంతో పవిత్రమైందన్నారు. పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ మగ్బుల్ ఉసేన్, మాజీ ఎంపీటీసీ యూసఫ్ ఉసేన్, అశ్వర్థనారాయణ పాల్గొన్నారు.

100 బియ్యం ప్యాకెట్ల పంపిణీ

అవుకు: రంజాన్ పండుగను పురస్కరించుకుని అవుకు పట్టణానికి చెందిన అబ్దుల్లా అండ్ కో యాజమాన్యం పేద ముస్లింలకు బియ్యం పంపిణీ చేశారు. ప్రతి ఏడాది తాము నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని అబ్దుల్లా అండ్‌కో యజమానులు షేక్ పీరా, షేక్ రసూల్, షేక్ రఫి, షేక్ చాంద్ తెలిపారు.
డోన్ టౌన్: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 20 నిరుపేద ముస్లిం కుటుంబాలకు వైఎస్సార్‌సీపీకి చెందిన కమలాపురం సర్పంచ్, శుభం విల్లా అధినేత రేగటి అర్జున్ రెడ్డి శుక్రవారం రూ.40వేల విలువ చేసే నిత్యావసర సరుకులు (రంజాన్ తోఫా) పంపిణీ చేశారు. కార్యక్రమంలో శుభం విల్లాస్ మేనేజింగ్ పార్టనర్ ప్రశాంత్, ద్రోణాచలం సేవా సమితి సభ్యులు షాదీఖానా రాజా, గురుస్వామి, తాహేర్‌బాషా, బాబ, ఫయాజ్ పాల్గొన్నారు.

సమాజ సేవలోనే సంతృప్తి

బేతంచెర్ల: సమాజసేవలోనే సంతృప్తి లభిస్తుందని బేతంచెర్ల ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని నిరుపేద ముస్లిం యువతుల పెళ్లిళ్ల సందర్భంగా వారికి ఆ కమిటీ ఆధ్వర్యంలో రెండు బీరువాలు అందజేశారు.

బిల్లులు ఇవ్వకపోతే చర్యలు

ప్యాపిలి: బిల్లులు ఇవ్వకుండా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి షేక్షావలి హెచ్చరించారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విత్తనాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. పత్తి, మిరప, టమాట విత్తనాల డీలర్లు తప్పని సరిగా రైతులు కొనుగోలు చేసే విత్తనాలకు బిల్లులు ఇవ్వాలన్నారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.